విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు : 8 వెల : 2.00

## భూభారతి పోర్టల్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




తెలంగాణలో భూభారతి పోర్టల్ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఈ కార్యక్రమానికి డిప్యూటీ భట్టి విక్రమార్క స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్?, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది.ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి అప్?టు డేట్ ఉన్న సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్?పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు.

## జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ సమీపంలో
# ఘోర రోడ్డు ప్రమాదం




జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం లారీని వెనుక నుండి ఢీ కొట్టిన కారు అక్కడికక్కడే ముగ్గురు మృతి.ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుల్లో ఇద్దరు మహిళలు ఒక పురుషుడు ఉన్నారు. కారు నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదంతో హైవేపై కాసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. కారు హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు పోలీసులు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**
రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏఐఆర్ఎఫ్) జమ్మికుంట శాఖ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు బ్రాంచి సభ్యుల సమక్షమున రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి రాజేశ్వర్,కార్యదర్శి ఆదేశాల మేరకు మొయినుద్దీన్ ల అనుమతి తో తాత్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు జి చంద్రయ్య అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జీవిత విశేషాలు,విద్య నేర్చుకున్న విధానం ఆయన అనుభవించిన కష్టాలు సాధించిన విజయాల గురించి వివరించారు. బ్రాంచి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యమాలు,రాజ్యాంగ రచన, ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం లోని కొన్ని విషయాల పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని మరియు కనీసం రాజ్యాంగ ప్రతిని ప్రతి ఒక్కసారి దగ్గర కలిగి ఉండాలని, ప్రతి భారతీయుడు లింగ వివక్ష లేకుండా విద్యను అభ్యసించాలని,విద్యతోనే అన్ని సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు టి వెంకటస్వామి, ఎండి మోయినుద్దీన్, ఎండి ఖాజా మొయినుద్దీన్, ఎండి ఖాదర్ ఖాన్, ఎస్ రాజయ్య, బి సాంబయ్య లతో పాటు పలువురు రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను నిలదీసిన బీ జె పి నాయకులు



**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించారని,బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీను, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్ లు జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆయాజ్ వైఖరిని తప్పుపడుతూ నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ పరిధిలో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించే వారని అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఇచ్చి మధ్యాహ్నం వరకు నిర్వహించే వారని, ఈరోజు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తూతూ మంత్రంగా అరగంటలోనే కార్యక్రమం ముగించడం, అక్కడికి బిజెపి పార్టీ నేతలు రాగానే కార్యక్రమం ముగిసింది అని మున్సిపల్ కమిషనర్ వెళ్తుంటే బిజెపి నేతలు నిలదీయగా నిర్లక్ష్యంగా దాటవేసే ధోరణితో సమాధానం ఇచ్చారని బిజెపి నేతలు కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ లేకుండా మున్సిపల్ కమిషనర్ జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ జయంతి వేడుకలు నామా మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. కమిషనర్ ఆయాజ్ తన నిర్లక్ష్య వైఖరిని వీడి రానున్న రోజుల్లో మహనీయుల జయంతి వేడుకలను అన్ని పార్టీలను కలుపుకుని ఘనంగా నిర్వహించాలని హెచ్చరించారు. కేవలం అధికార పార్టీ తొత్తులా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, పల్లెపు రవి,మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, యగ్గని చందు, రాకేష్ ఠాకూర్, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, మైస లక్ష్మి, విజయ్, పోడెటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## చంద్ర రథోత్సవంలో భక్తుల తిప్పలు



**-పట్టపగలే చుక్కలు...**
**-సరిపడా వేయని చలువ పందిళ్లు...**
**-దేవుడు వరమిస్తే పూజారి అడ్డుపడినట్లు...**

**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**
అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇళ్ళందకుంట బ్రహ్మోత్సవాలలో భక్తులు ఇబ్బందులు పడ్డారు.ఆదివారం రాత్రి ప్రారంభమైన చంద్ర చంద్ర రథోత్సవ%శీ% సోమవారం సాయంత్రం వరకు కొనసాగింది. శ్రీ సీతారాములు దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు వేశారు. కానీ చలువ పందిళ్లు పూర్తిగా వేయనదువల్ల భక్తులు ఎండలో నిల్చోలేక అవస్థలు పడ్డారు.సూర్యుడి ప్రతాపం తో ఎండ వేడికి పైన మాడు కింద పదాలు వేడెక్కాయి.పట్టపగలే చుక్కలు కనిపించాయి.బాగానంతుని పైన బార%శీ%వేసి గంటల తరబడి ఎండలో భగవంతుని దర్శనానికి నిలబడ్డారు. వృద్దులు,చంటి పిల్లలు ఎండ వేడికి తట్టుకోలేక విలవిలలాడారు.భగవంతుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లు అనే చందనంలా తయారైంది నిర్వాహకులు పని.ప్రత్యేక దర్శనానికి పైసలు తీసుకుంటున్న శ్రద్ధ భక్తుల కోసం సరైన ఏర్పాట్ల లో లేదని భక్తులు అభిప్రాయ పడుతున్నారు.దేవాలయంలో కొబ్బరికాయలకు, దుకాణాలకు వేలం పాట వేసి వారికి కల్పించిన సౌకర్యాలు భగవంతుని దర్శనానికి వచ్చే భక్తులకు కల్పించలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వాహకుల వైఖరి మార్చుకోవాలని అనుకుంటున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**రామాయంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్ )ఏప్రిల్ 14**

మెదక్ జిల్లా రామాయంపేట మండల ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో వ్యాప్తంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను దళిత బహుజన సంఘాల నాయకుల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బడుగు బలహీనల వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రతి ఒక్క పౌరుడు ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంబళ్ల జ్యోతి శ్రీనివాస్. మాజీ సర్పంచ్ మానెగల రామకృష్ణయ్య రైతు సమితి అధ్యక్షుడు నర్సారెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర దుర్గయ్య. బండమీద సాల్మన్. మా దూరి రత్నం. తుడుం శ్రీనివాస్ . తమ్మగల శ్రీనివాస్. తుడుము రాజు. అభిమానులు అంబేద్కర్ సంఘం దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు చేగుంట



**(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 14**

చేగుంట మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, సంఘర్షణ పేరుతో కాకుండా జోడించు సమీకరించు అనే గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, సమాజానికి మార్గదర్శనం చేశామని ప్రపంచాన్ని మేలుకొలుపుదాం మేలుకొలుపువడమే కాకుండా ఏలుకుంటామని ని నదించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారన్నారు, ప్రపంచంలో గొప్ప మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక జీవితం ఆదర్శప్రాయంగా నిలబడిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 14**

చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ పాల్గొన్నారు, వేడుకలకు హాజరయిన ఆయనను అంబేద్కర్ యువజన సంఘ%శీ% ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా డాక్టర్ మైనపల్లి రోహిత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ఉద్యోగులుగా ప్రజాప్రతినిధులుగా చాలామంది కొనసాగుతున్నారని ఆయన అన్నారు, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, కృపావతి యాదగిరి, మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి,మిర్జాపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం సాయి శేఖర్, మాజీ ఉపసర్పంచ్ మనోజ్ కుమార్, చిరంజీవి, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ కు నివాళులు అర్పించిన బిఎస్ఐ



**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్తా):**

సారనాథ్ బుద్ధ విహార్ బూచనెల్లి ఆధ్వర్యంలో ద బుద్దిస్ట్ సొసైటీ సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ర్యాలీగా వచ్చి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అల్పాహారం ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్, బిఎస్ఐ సభ్యులు బక్కప్ప, సుభాష్, దశరథ్, రాజ్ కుమార్, రాకేష్, నర్సింలు, మిలట్రీ రాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**చిన్న శంకరంపేట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 14**

చిన్న శంకరంపేట మండలం మదూర్ సొసైటీ పరిధిలోని గజగట్లపల్లి, శాలిపేట, మదూర్, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మదూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాన్ రెడ్డి ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఏ గ్రేడ్ రకానికి 2320 బి గ్రేడ్ రకానికి 2300 రూపాయలు, క్వింటాలు ధాన్యానికి చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ సెక్రెటరీ కృష్ణ, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత జన్మదిన వేడుకలు



**–డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు జరిపారు..**

**–ముఖ్యఅతిథిలుగా హాజరైన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్, నాగుర్ల వెంకన్న,బాల మల్లు హాజరయ్యారు..**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిది)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మరియు చింతలపల్లి వద్ద బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ స్థలంలో భారత రాజ్యాంగ నిర్మాత బహు ప్రజ్ఞాశాలి విద్యావేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలదండ వేసి నివాళులు అర్పించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని నిర్మించడం ద్వారా సమాజాభివృద్ధి చట్టాల ద్వారా కుల వివక్ష లేకుండా రాజ్యాంగంలో దేశ అభివృద్ధి కోసం అనేక చట్టాలను పొందుపరిచారని అన్నారు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం ఆయన ఆశయ సాధన కోసం పనిచేశామన్నారు గతంలో కంటే దినదినాభివృద్ధి చెందింది అన్నారు. అలాగే బిఆర్ఎస్ హయాంలోనే హైదరాబాద్ నడి ఒడ్డున జాతి గర్వించేలా,జగమంతా కనిపించేలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత మన కెసిఆర్ ది అలాగే అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మైనారిటీ సెల్ అధ్యక్షులు మధార్ మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు దుగ్యాని సమ్మయ్య వేముల సమ్మయ్య చదిరం నాగేశ్వర్ కుర్ర సాంబా మూర్తి గౌడ్ అంబాల రాజ్ కుమార్ కోరే రాజ్ కుమార్ డెంగు రమేష్ రాజేశ్వరరావు శివాజీ సతీష్ ప్రహ్లాద రావు రాజేశ్వర్ రావు ఉట్కూరి కార్తీక్ యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, అడ్డూరి నవీన్,బొంకూరి కార్తీక్ తక్కలపల్లి వినయ్ రావు భగవాన్ గౌడ్ అడ్డూరి అనిల్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న బీ.ఆర్ అంబేద్కర్ అందరివారు...



**–సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు,**

**–నివాళులర్పించిన ప్రభుత్వ విప్, కలెక్టర్ ఎస్పీ, ప్రజా ప్రతినిధులు,**

**వేములవాడ , ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సంఘాల నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుందని, మహిళలందరికీ ఉచితంగా బస్సు సేవలు అందిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలని మహోన్నత ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. నేత కార్మికుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని, నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ శాఖలకు అవసరమయ్యే అన్ని ఆర్డర్లు సిరిసిల్లకు అందించేలా ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి ఆగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేస్తుందని ప్రభుత్వ వేల్లడించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిన్న శంకరంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 14**

చిన్న శంకరంపేట మండలంలో పలు గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, మదూర్ గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రానికి చేరుకున్నారు, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక మాజీ సర్పంచ్ రాజిరెడ్డి అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సాయిలు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోచయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే నేడు బడుగు బలహీన వర్గాలు ఉద్యోగులుగా,ప్రజాప్రతినిధులుగా, కొనసాగడం జరుగుతుందని, యువకులు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు, రాజ్యాంగ నిర్మాణం కోసం ప్రపంచ నాలుమూలలు తిరిగి రెండు సంవత్సరాల 11 నెలలు కష్టపడి రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని వారన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోచయ్య, సత్యనారాయణ, నాంపల్లి, సాయిలు, సురేందర్ నాయక్, రమేష్ గౌడ్, మేడి నగేష్, డప్పు నర్సింలు, తోపాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జంగారాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చిన్న శంకరంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 14**

చిన్న శంకరంపేట మండలం జంగారాయి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జంగారాయి చందాపూర్ అంబాజీపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్లు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని, విక్రయించిన ధాన్యానికి త్వరలోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, అంజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, పడాల కిషన్, వడ్ల శ్రీనివాస్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 14**

నిజాంపేట మండల వ్యాప్తంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో అధికారికంగా చేపట్టారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాల నాయకులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రతి ఒక్క పౌరుడు ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షుడు టంకరి లక్ష్మణ్,మాజీ సర్పంచ్ కోమ్మట సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,అమర్,బండారి ఎల్లం,బండారి ప్రశాంత్,కొమ్మటసుధాకర్,సిద్ధరామిరెడ్డి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్,గరుగుల సుధాకర్,చల్మేటి నరేందర్, జాల పోచయ్య,పంజా బాబు,అర్జున్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**నార్సింగి(మన వార్తా ప్రతినిధి నరేంధర్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ శాఖల అధికారులు సిబ్బంది తో పాటు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి స్నేహ యూత్ అసోసియేషన్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల మండల శాఖా ఆధ్వర్యంలో వేరు వేరుగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అన్ని మతాల వారికి సమాన హక్కులు, సమాన విద్య లాంటి అనేక హక్కులను కలగ జేసారని కొనియాడారు.ప్రతి ఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, దేశ యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు పాల్గొన్నారు.

## కుద్దుస్ కుటుంబానికి బియ్యం అందజేత



**గజ్వేల్ ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ల కుద్దుస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా తీగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నేత నారపాక పరుశురాం సోమవారం జన్మదినం సందర్భంగా కుద్దుస్ కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ తన పుట్టినరోజు నాడు కుటుంబానికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. జన్మదినం అంటే సంబరాలు చేసుకోవడం జరుగుతుందని, అలాగే సంబరాలకు దూరంగా ఉంటూ సామాజిక సేవ చేయాలని సంకల్పంతో సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ యువకులు లోకేష్, సంతోష్, నిఖిల్ రెడ్డి, మహేష్ శివశంకర్ బాలకృష్ణ రమేష్ కృష్ణ, విజయ్, ఐలయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు



**గజ్వేల్ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు అని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గజ్వేల్ లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా,కృష్ణ,రాజ లింగం గౌడ్,,బుచ్చిరెడ్డి,జానీ,సాయిరాం, రాజ శేఖర్ రెడ్డి, రామ్ చంద్ర రెడ్డి, కొత్తపేట రాజమణి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**గజ్వేల్ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ బస్ స్టాండ్ వద్ద సోమవారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ పావన్,శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి నాయకులతో కలిసి చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఉపయోగపడతాయని, గజ్వేల్ బస్ స్టాండ్ లో సత్యసాయి బాబా సేవ సమితి వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అన్నారు ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ నాయకులు శ్రీహరి,రాజయ్య,ప్రవీణ్, సత్య సాయి సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం...



**బూర్గంపాడు,మనవార్త** :బూర్గంపాడు మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడె మహనీయుడు అవుతాడని తెలిపిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా అవమానాలను ఆయుదంగా మలుచుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని మెండు భాస్కర్ అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ ఏమి కాదని సమానత్వాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్, ప్రతిరోజు ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ విధులను ప్రారంభించాలని మొరంపల్లి బంజర గ్రామస్తుడు సెనగ మల్లేష్ అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మహనీయుడు, అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదు, అందరివాడు సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించి ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు, చదువే మార్పుకు మూలమణి ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డొంకన చంద్రశేఖర్.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం



**బూర్గంపాడు,మనవార్త :**

బూర్గంపాడు మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడె మహనీయుడు అవుతాడని తెలిపిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా అవమానాలను ఆయుదంగా మలుచుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని మెండు భాస్కర్ అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ ఏమి కాదని సమానత్వాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్, ప్రతిరోజు ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ విధులను ప్రారంభించాలని మొరంపల్లి బంజర గ్రామస్తుడు సెనగ మల్లేష్ అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మహనీయుడు, అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదు, అందరివాడు సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించి ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు, చదువే మార్పుకు మూలమణి ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డొంకన చంద్రశేఖర్.

## ఉప్పల శ్రీనివాస్ గుప్త ను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ను మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాద పూర్వకంగా కలిసి ఆలేరు మండలంలోని తూర్పు గూడెం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చైత్ర పౌర్ణమి రోజున, లోక కల్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిషేక లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని, అన్నారు, అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయమని ప్రజలను భక్తి మార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభిందనీయం అని అన్నారు,ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, సినీ నిర్మాత సామా శ్రీధర్,నేతి శ్రీనివాస్, ఎన్ సీ సంతోష్,కొమరవెల్లి ప్రవీణ్, గాలయ్య, గందే సంతోష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



**గజ్వేల్ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు సమీర్, గుంటుకు శ్రీనివాస్,అజార్, నాగరాజు నేత, సుఖేందర్ రెడ్డి,జకీర్,అరుణ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులతో అంబేద్కర్ ఆశయం కొనసాగించాలి

**-సిద్దం ఉజ్వల్ రెడ్డి..**



**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్తా)**: పీడిత ప్రజల ఉన్నత చదువులు చదువుకుని అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి సిద్దం ఉజ్వల్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జహీరాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ తన జీవిత కాలంలో ఎదుర్కొన్న సమస్యలను గుర్తు చేశారు. అంబేద్కర్ ఉన్నత చదువులు చదువుకుని, దేశంలో పీడిత ప్రజలను బందీలుగా చేసిన వివక్ష అనే సంకెళ్లను తుంచివేశారు అన్నారు. పీడిత ప్రజలు ఉన్నత చదువులు చదువుకుని సమాజంలో గౌరవంగా జీవించినాడే అంబేద్కర్ ఆశయం సిద్ధిస్తుందని అన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణంలో స్తానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన సర్పంచ్ ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి,టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు చూపిన బాట అనుసరణీయమని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, తాళ్ల ఆంజనేయులు గౌడ్,ఇక్బాల్ , రాజ శేఖర్ రెడ్డి, ఉప్పల ప్రవీణ్, జానీ, రవి గౌడ్, కప్పు భాస్కర్,సమీర్, నాయిని తిరుపతి, పంజాల నరసింహులు గౌడ్, రాజలింగం,జమీర్ బేగ్, రాజు, దాసు, నర్సింలు, కృపానందం, షేర్ల భాస్కర్, నరేష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు కొమరవెల్లి ప్రవీణ్, విష్ణు వర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను జహీరాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమాన సంఘాల నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో సమతా సైనిక్ దళ్, ఆయా సంఘాలు నీలిరంగు ఝండాలతో జై భీమ్ నినాదాలు చేస్తూ విడి విడిగా ర్యాలీలు నిర్వహించారు. జహీరాబాద్ ఎంపి సురేశ్ శెట్కర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, పురపాలక సంఘం కమీషనర్, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి, సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి రాంచందర్, బిజెపి నాయకులు, ఎల్ఐసి యూనియన్ అధ్యక్షులు విఠల్ గౌడ్, ఎస్జీటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
డాక్టర్ బీ.ఆర్ .అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా వర్గల్ మండల్ శాఖారం గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి,తూప్రాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి,గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి వర్గల్ మండల్ కాంగ్రెస్ నాయకులు కారోబార్ యాదగిరి,ధనరాజ్,పంగ యాదగిరి,సత్తయ్య,రాజు,యాదగిరి ,యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్,సాయి కుమార్,నవీన్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఉజ్వల్ రెడ్డి




**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సిఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. జహీరాబాద్ మండలం ఉగ్గెల్లి రైతు వేదిక కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సిఎం వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి ప్రారంభించిన భూభారతి కార్యక్రమాన్ని తిలకించారు. జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి ఏవో లావణ్య, అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులు, నాయకులు అక్బర్ హుస్సేన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ సర్పంచ్ జుబేర్, న్యాల్కల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ గౌడ్, నరేష్, నరసింహారెడ్డి గడ్డం బాబు, కిషన్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత జుబేర్ పాష



**గజ్వేల్ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రధాత అని బి ఆర్ ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర నాయకుడు జుబేర్ పాషా అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన బి ఆర్ ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర నాయకుడు ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి అంబేద్కర్ అని అన్నారు,బి ఆర్ ఎస్ హయాంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అతి పెద్ద విగ్రహం హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణకు మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం




**(మన వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణకు మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి రాంచందర్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సీపీఎం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కులవ్యక్షకు వ్యతిరేకంగా, సామాజిక అనిచివేతలకు వ్యతిరేకంగా, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. భారతదేశంలో ఉన్నటువంటి కుల వివక్షతను సామాజిక అణిచివేతలను సంపద మొత్తం ప్రజలందరి చేతిలో ఉండాలని, భారతదేశం లౌకిక రాజ్యంగా ఉండాలని అంబేద్కర్ ఉద్యమించాడని అన్నారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాయడం మూలంగానే ఈ దేశంలో ఎన్నో అసమానతలు, దోపిడి వ్యవస్థ రోజుకు బలపడుతున్నప్పటికి రాజ్యాంగం పై నమ్మకంతో ప్రజలు కొంత సహనంతో ఉంటున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చేయాలని, లౌక్యవాదాన్ని తొలగించాలని మత రాజకీయాలు చేస్తూ, దేశ ప్రజలను చీల్చడం కోసం కులాలను, మతాలను రాజకీయాలకు వాడుకుంటూ తీవ్రమైన తప్పిదాలు చేస్తుందని విమర్శించారు. ప్రశ్నించే వారిపట్ల అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేస్తుందని, ఇలాంటి చర్యల మూలకంగా ప్రజలతో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని బలపరచాలంటే అంబేద్కర్ గారు చెప్పినటువంటి విషయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకోవాలి అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి కుట్రను ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టడమే బిఆర్ అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కే చంద్రన్న, కౌడి నర్సింలు, సంగన్న, కె లక్ష్మణ్ రాజు, సంగన్న, సలీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ఎల్.వెంకటేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి)**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకను స్థానికులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారు ప్రజలకు ఓటు హక్కుతో పాటు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారు రచించిన రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు అమలు అవుతుంది కాబట్టి వారు అన్ని వర్గాల ప్రజల మనిషిగా వెలుగొందడం చాలా సంతోషం అంటూ తెలియజేశారు వారి ఆశలను మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహాదేవ్.మల్లేష్.లక్ష్మణ్. శివ. తాయప్ప రాజు వెంకన్న మరియు యువకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ డా. బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి)**
బడుగు బలహీన వర్గాల కోసం పిడికిలి బిగించిన అభ్యుదయ వాది, భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ గోవిదుడు, బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో జరుగుతున్న జయంతి వేడుకల్లో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్. ఆ మహోన్నత్తుడు చేసిన కృషి వల్లే వెనుకబడిన వర్గాలు స్వగర్వగా ఎదగగల్గుతున్నారని అన్నారు. ఆ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగం నేటి మహోన్నత భారతానికి దూక్సీచిగా ఉందని, ఆ మహోన్నతడు చేసిన కృషి ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్, సీనియర్ నాయకులు నందు, బసవ రాజు, లక్ష్మి బాయ్, తిరుపతి రెడ్డి, భాస్కర్, వినోద్ యాదవ్, శ్రీను, రవి, గణపతి, రవి శంకర్ నాయక్, జుబెర్, సాగర్ చౌదరి, వెంకటేష్, ఫాజిల్, సాయి కుమార్, చారీ, రాము యాదవ్, బళ్ళు, నయీమ్, అంజయ్య, యాదగిరి యాదవ్, సదరామ్, రమేష్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న తెలంగాణ హై కోర్టు జస్టీస్ ఎన్. తుకరాంజీ



**వేములవాడ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
ఎపి రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఏ.హరిహర నంద శర్మ,రాజస్థాన్ రాష్ట్ర హై కోర్టు జస్టిస్ ఎం.లక్ష్మణ్ లతో కలసి తెలంగాణ హై కోర్టు జస్టిస్ ఎన్. తుకరాంజీ సోమవారం రోజు శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, స్వామి వారి కళ్యాణమడపంలో న్యాయమూర్తులకు ఆలయ ఈఓ కే వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వారి వెంట సిరిసిల్ల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, స్థానిక తాసిల్దార్ కె విజయ ప్రకాష్ రావు ప్రోటోకాల్ ఏ ఈ ఓ జి అశోక్ కుమార్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు మరియు ఆలయ సిబ్బంది కోర్టు సిబ్బంది.

## చందానగర్ నూతన సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుర్ల తిరుమలేష్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి)**
చందానగర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలను స్వీకరించినటువంటి సుంకరి విజయ్ ని పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగనిర్మాతభారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు




**తలకొండపల్లి.ఏప్రిల్ 14. మన వార్త ప్రతినిధి**
వెల్జాల్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడనికాంగ్రెస్ నాయకులు అన్నారు.డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన స్థాయికి వచ్చేంతవరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించారని ఆయన చెప్పారు.భారత దేశం లో రాజ్యాంగాన్ని ఖురాన్, బైబిల్, భగవత్ గీత లాగా ఆచరిస్తారని, అందుకే మన దేశంలో ఎటువంటి వైషమ్యాలు లేకుండా అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అన్నారు.అధికారంలో ఉన్న నాయకులు గానీ, చట్టాలు అమలు చేసే అధికారులు కానీ, అంబేద్కర్, పూలే స్ఫూర్తిని వాళ్ళు అర్థం చేసుకుంటే మన భారతదేశం అఖండంగా మిగతా దేశాల కంటే గొప్పగానిలబడుతుందని వారు అన్నారు.అగ్ర వర్ణాలు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలుఅందరూఈరోజుసుఖసంతోషాలతోభారతదేశంలోఉండగలుగుతున్నారంటే దానికి కారణం అంబెడ్కర్ చూపిన విధానం అని స్పష్టం చేశారు.అంబేద్కర్ ని చూస్తే తన చేతిలో ఒక పుస్తకాన్నిచేతపట్టుకున్నారంటే ఈ దేశంలో ప్రతి పేదవాడు చదువుకోవాలని సంకేతం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ముజిబుర్ రహమాన్, మాజీ సింగల్ విండో చైర్మన్, ఏ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి నర్సింలు, ఎంఏ అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం శరత్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, పి సుల్తాన్, వి కుమార్, నాయకులు ఏ. వెంకటరెడ్డి, వి శేఖర్ రెడ్డి, టీ రాఘవేందర్ గౌడ్, వి రాజు,ఎల్ మల్లేష్, ఎల్ అజయ్, పి విష్ణు, అబ్బాస్, దుబ్బ గణేష్, చలి చీమల యాదయ్య,వి. యాదయ్య, దుబ్బ గణేష్, వి. జంగయ్య, ఎండి నసీర్, దూల్ల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలతో అప్రమత్తమైన కల్వకుర్తి రైస్ మిల్లర్లు



**కల్వకుర్తి.ఏప్రిల్ 14. మన వార్తా ప్రతినిధి.**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సెలవు దినం లోను అప్రమత్తమైన అధికారులు పలువురి పిర్యాదులతో ఓ రైస్ మిల్లును రోజంతా తనిఖీ చేసి 1075 క్వింటాళ్ల రేషన్ బియ్యంగా నిర్ధారించి కేసు కట్టిన సంఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ తనిఖీలు రాష్ట్ర స్థాయి అధికారులు నిర్వహించడంతో హైదరాబాద్ రహదారిలో గల ఓ రైస్ మిల్లులో , గతంలోనే ఒక విలేకరిపై తప్పుడు ఆరోపణలతో కేసు కట్టించే ప్రయత్నం చేసిన ఈ యజమానులు రాత్రికి రాత్రే రేషన్ బియ్యాన్ని అక్కడినుండి తరలించినట్టు పిల్లి వచ్చే ఎలుక గప్ చుప్ అన్న చందంగా సర్దుకున్నట్టు పలు ఆరోపణవినిపిస్తున్నాయి.అదేవిధంగా భారీ గోడలు, నిఘా నేత్రాలు, ప్రహరీగేటుకు తాళాలు వేసి మూడంచల భద్రతతో రేషన్ రీసైకిలింగే గాక పలు అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడుతున్నట్లు తోటి మిల్లర్లు ఆరోపిస్తున్నారు. ఇతర రైస్ మిల్లర్లు తెరిచిన పుస్తకంగా మేము వ్యాపారం చేస్తున్నామని వారు మాత్రం మూడు అంచల భద్రతతో పలు అసాంఘిక కార్యపారకలాపాలకుపాల్పడుతున్నట్లు,పలు సందర్భాల్లో ప్రహరీ గేటును పోలీసులుసైతంతెరవనీయలేకపోవడం లో అసలు మర్మమేంటని అంతు చిక్కటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.కాగా నూతన నాయకుడిగా ఎన్నికైన ఒకరు కూడా ఈ మూడంచెల భద్రతతో రేషన్ రీసైకిలింగ్ తో పాటు వివిధ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. నాయకుడిగా ఎన్నికఅయ్యేందుకుఓనియోజకవర్గానికి శాసనసభ్యుడు ఎలా చక్రం తిప్పుతారో అదే రీతిలో విందు, వినోదాలతో ఆకర్షిస్తూ విజయం సాధించారని కూడా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.నాయకుడిగా ఉంటే ఏదేచ్ఛగాఎదురులేని వ్యాపారునిగా వ్యాపార దిగ్గజముగా ఎదగగలం అని, చలనచిత్ర సన్నివేశాలను తరదన్నేలా చక్రం తిప్పారని తన ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తుంది.మొత్తం మీద బహిరంగంగానే బరితెగించి లారీలకు లారీలు అక్రమంగా రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తున్న విషయాన్ని ఫిర్యాదు దారులు జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం పోవడంతో రాష్ట్రస్థాయి అధికారులను ఆశ్రయించారని సమాచారం.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గంభీరావుపేట ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనాలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల పరిషత్. రెవెన్యూ కార్యాలయం. గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, అంబేద్కర్ సంఘ నాయకులు బరుకుటం తిరుపతి, నరేష్ వర్మ, ఇరిగి పరశురాములు, ఎర్రోళ్ల శంకర్, దోసల చంద్రం, దోషాల ఉపేందర్, చందు, సందీప్, మల్యాల రాజ్వీర్, ఎగదండి స్వామి కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు హమీద్, గంట అశోక్, పాప గారి వెంకటస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య లతోపాటు పెద్ద ఎత్తున అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షలతో నష్టపోయిన రైతులను పరామర్శించిన ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట , టంగుటూరు గ్రామాలతో పాటు పలు గ్రామాలలో కురిసిన ఆకాల వర్షాల కారణంగా వరి పంటలు , మామిడి , సపోటా తోటలను , కూలిన ఇళ్లను సందర్శించి నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సోమవారం రోజు పరామర్శించారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ , ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి చరవాణి ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. సంబంధిత అధికారులకు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంటను , తోటలను నష్టం అంచనా వేయాలని ఆదేశాలిచ్చారు. కౌలు తీసుకుని వ్యవసాయం చేసిన రైతులు కన్నీరు మున్నీరవుతుంటే బీర్ల అయిలయ్య ఓదార్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని రైతన్నలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ భూమి పూజ చేశారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు కేటాయించారు.అందులో భాగంగా సోమవారం రోజున తాళ్లపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పల్లె సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్,ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్,ఉపాధ్యక్షులు గుంటి మహేష్,బీజేవైఎం మండల అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్,చక్రాల కార్తీక్,గ్రామ ప్రజలు సింగిరెడ్డి వెంకటరామ్ రెడ్డి,అబ్బు నారాయణరెడ్డి,అబ్బు శ్రీనివాస్ రెడ్డి, సామ భాగ్యరెడ్డి,నాంపల్లి హరీష్,కనకయ్య,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు



**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా , అంబేద్కర్ విగ్రహం దగ్గర 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్సీ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే స్వాతంత్రం తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో దేశం ముందుకు పోతుందన్నారు. సమాజంలో బాధ్యతలను , పదవులను , సమాన విద్య , సమానత్వ హక్కులు , ప్రాథమిక హక్కులన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో , ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ప్రాథమిక హక్కులు , సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని పూర్ణ రూపుకు తీసుకువచ్చారన్నారు.మూఢ నమ్మకాలను పక్కనపెట్టి , ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని , దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహాను భావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం , సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం , ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి , జె ఏ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి , ఎస్సీ కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్ , జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు , మున్సిపల్ కమిషనర్ రాజలింగంశ, వివిధ సంఘ నాయకులు , ప్రజా ప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వానశ్రీ ఫ్లెక్స్ ప్రింటర్ నర్సన్న పై అభిమానం చాటుకున్న తెలంగాణ రాష్ట్ర వికలాంగుల

# హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్



**వేములవాడ ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

నర్సన్న జన్మదినం సందర్బంగా తనకు ఫోన్ ద్వారా తెలియజేసి వేములవాడ లోని రెండవ బైపాస్ లో తన షాప్ లో మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న పట్టు వస్త్రంతో సన్మానించిన ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓదెల నరేష్ గత కొన్ని సంవత్సరాల నుండి వేములవాడ లో ఉంటున్నా ఓదెల నరేష్ వేములవాడ పట్టణంలో అయ్యప్ప ఫోటో స్టూడియో మహేందర్ ద్వారా వానశ్రీ ఫ్లెక్స్ ప్రింటర్ నర్సయ్య నాకు పరిచయం ఇప్పటివరకు తన పుట్టినరోజు వాట్సప్ స్టేటస్ ద్వారా చూసి అనుక్షణం ఆలోచించకుండా విషెస్ తెలిపి ఫోన్ చేసి తన షాప్ లో వేములవాడ రాజన్న పట్టువస్త్రంతో పాటు లడ్డు ప్రసాద్ అందించిన వికలాంగుడు ఓదెల నరేష్.నర్సన్న ఎక్కడ కలిసిన మంచి ప్రేమతో ఆప్యాయంగా పలకరిస్తాడు. నరసన్న నామధ్య చాలా ప్రేమ అభిమానం ఉంది. ఇప్పటివరకు ఇలానే నూరేళ్లు కలిసి ఉండాలని ఆ వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## కులం కన్నా గుణం గొప్పది మతం కన్నా మానవత్వం గొప్పది అంటున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్



**–వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన కోరుట్ల ఆయుర్వేదిక్ డాక్టర్ రమణ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఓదెల నరేష్..**

**వేములవాడ ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన కోరుట్ల ఆయుర్వేదిక్ డాక్టర్ రమణపై గొప్ప మనసుతో ప్రేమాభిమానంతో వికలాంగుడు ఓదెల నరేష్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం తదనంతరం మర్యాదపూర్వక కలిసిన నరేష్ వికలాంగుడు నేను ఆయుర్వేదిక్ డాక్టర్ రమణ ని నేను సొంత బావల భావించిన వికలాంగుడు నరేష్ ఆయుర్వేదిక్ రమణ ఫ్యామిలీ ని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో వారు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా వికలాంగుడు నరేష్.

## హెచ్ సి యు పై జరుగుతున్న అవాస్తవాలు మోడీకి తెలియదా..




**–గాంధీభవన్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హెచ్ సి యు పై జరుగుతున్న అవాస్తవ ప్రచారం గురించి మోడీ కి తెలియనట్లు ఉందని గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కంచె గచ్చిబౌలి భూమి వివాదం సుప్రీం కోర్టులో ఉంది. మోడీ వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ సర్కార్ పై మాట్లాడడం సరికాదు. ఏఐ మార్ఫింగ్ ఫోటోలకు మోడీ కూడా నమ్మినట్లు ఉన్నారు..అందుకే అలా మాట్లాడుతున్నారు. అంబేద్కర్ పుట్టిన రోజునే వాక్ స్వాతంత్ర్యాన్ని మోదీ దుర్వినియోగం చేస్తున్నారు.ప్రధాని కార్యాలయంలో ఉన్న అధికారులు తెలంగాణ వచ్చి ప్రభుత్వం పథకాలకు ఎంత ఖర్చు చేస్తుంది అన్న సమాచారం తెలుసుకొని వెళ్ళాలి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వంలో మా ప్రభుత్వం చేసిన దాంట్లో సగం కూడా చేయలేదు. మోడీకి కాంగ్రెస్ ప్రభుత్వాల భయం పట్టుకుంది.ఓబిసి అని చెప్పుకునే మోదీ ఇప్పటివరకు బీసీ కుల గణన పై స్పందించలేదు. ఏ రాష్ట్రంలో ఎంత సంక్షేమానికి ఖర్చు చేశారో మోడీ చెప్పాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**–యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి జింక శ్రీధర్...**

**వేములవాడ ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబాసాహెబ్ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై జిల్లాల రమేష్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ప్రపంచంలోని ప్రతి దేశంలో వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం భారతీయులుగా మనందరం గర్వించదగ్గ విషయమని అన్నారు. అణిచివేయబడుతున్న వర్గంలో జన్మించిన ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడుతూ దేశంలో ఉన్న అసమానతలను తొలగించాలని లక్ష్యంగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాడి దేశ ప్రజలకు ఎన్నో రకాల హక్కులు కల్పించాలని అన్నారు. దేశ ప్రజలకు భారత రాజ్యాంగాన్ని రక్షణ కవచమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూలే కిషోర్, గుడిసె మనోజ్, గుండా థామస్, ఆవునూరి ప్రభాకర్, జింక శ్రీకాంత్, నేదురి రాజు, అలువాల రాము, కన్నం కిషన్, నేదురి శ్రీకాంత్, పొత్తూరు మనోహర్, జింక బాలయ్య, అల్వాల లచ్చయ్య, కొట్టపల్లి రాజు, లక్కే సాగర్, గుడిసె అరుణ్, తిరుపతి, మ్యాకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడి 134వ జన్మదిన వేడుకలు



**-ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..**

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రవేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు..**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14( మనవార్త ప్రతినిధి)** ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి, ఎమ్మార్పీఎస్ మండల పక్షాన నివాళులర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జరిపారు. అంబేద్కర్ ఆశయాలను ఎల్లప్పుడూ ఎమ్మార్పీఎస్ అనుసరిస్తుందని తెలియజేశారు. అంబేద్కర్ బడుగు బలహీనులందరికి సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించారు అలాంటి మహనీయుని జయంతి వేడుకలు పంచుకోవడం మన అదృష్టంగా భావించాలి అని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి అడ్డూరి అనిల్ ఆ మహనీయుడికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ, ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, కార్యదర్శి సురేష్ మాదిగ మరియు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, అడ్డూరి నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరి వాడు...

**-టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల...**



**హన్మకొండ ఏప్రిల్14(మనవార్త ప్రతినిధి):** భారత దేశానికి గొప్పరాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్అందరికీ సమాన హక్కుల, బాధ్యతలు అందించిన అంబేద్కర్ అందరివాడని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య భారతరత్న డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరి వాడని తిరుపతి అన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని సమసమాజ నిర్మాణం కోసం ప్రతిక్షణం తపించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్, బొడ్డు ప్రసాద్, వల్లల జగన్, ఇమ్మడి రాము, ఉసిల్ల నర్సింగ రావు, రావుల రాంబాబు, చింత దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**-అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్...**

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 143వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సోమవారం రోజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులంర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వేత్త , రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ప్రపంచంలోని అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారన్నారు. ఉన్నతాధికార హోదాలు , ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని అన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య కొనియాడారు.

# దిలాల్ పూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్ద గిరి ప్రదక్షిణ



**గజ్వేల్ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేసిన గ్రామస్థులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దిలాల్ పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎంతో మహిమాన్విత దేవాలయం అని, భక్తుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తే పుణ్యం లభిస్తుందని, అరుణాచల ఆలయం అంత ప్రసిద్ధి చెందిన పురాతన లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని ప్రతి ఒక్కరూ దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, రఘుపతి రెడ్డి, అత్తెల్లి రాజేశం అత్తెల్లి శ్రీనివాస్, అత్తెల్లి బాలేష్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,వెంకటరెడ్డి, అమృత రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, భరత్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# డా.బిఆర్ అంబేద్కర్ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



**-మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం రోజున రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మానకొండూర్ మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రాహానికి పులమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగ బద్దంగా సాధ్యమైందని అన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి,ప్రముఖ సంఘ సంస్కర్త,పేద బీద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి జయంతి ఉత్సవాలను జరపడం మన కర్తవ్యం అని అన్నారు. దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలను స్మరించుకున్నారు. కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక,గణతంత్ర,ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్నదని గుర్తు చేసుకున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి,సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అమలు పరుస్తున్న ఆర్థిక సామాజిక విధానాలలో బాబా సాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని ఆయన తెలిపారు. దళిత,గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా. ఎస్సీ,ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. గురుకులాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు పలు అనుబంధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వారికి ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను ఇప్పించింది అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత,గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. విదేశీ విద్యానిధి ద్వారా దళిత గిరిజన బిడ్డలకు ఆనాడు తెలంగాణ రాష్ట్ర) ప్రభుత్వం విదేశీ విద్యను అందించిందని గుర్తుకు చేసారు. అనంతరం మండలంలో అనారోగ్యంతో బాదపడుతున్న వారిని పరమార్శించి అధైర్యపడకండి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,మండల మాజీ ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సాదుల్,మాజీ ఎంపీటీసీ గొట్టిపర్తి పర్శరాములు,పట్నం అశ్విని -శ్రీనివాస్,సావనపల్లి వనజ -అనిల్,మీసరగండ్ల అనిల్ కుమార్,పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు,కొట్టె వెంకన్న,చదువల సతీష్,అంతగిరి భాస్కర్,దొంతుల శంకర్,బాబు సింగ్,పట్నం మహేందర్,సతీష్,కదురు శేఖర్,దయ్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు..



**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేష్, ప్రజా ప్రతినిధులు పోడేటి రామస్వామి,మారపెల్లి బిక్షపతి, పొనగంటి మల్లయ్య, శీలం శ్రీనివాస్, దేషిని కోటి, సుంకరి రమేష్, గుడెపు సారంగపాణి, , శ్రీరామ్ శ్యామ్, కొలకని రాజు, పొనగంటి సారంగం, పాత సత్యం,సాయిని రవి, శ్రీపతి నరేష్ లు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, బహుభాషా కోవిదుడు, అంబేద్కర్ అంటే ఒక్కనం అని, రాజ్యాంగ నిర్మాత, ఓటు హక్కు అనే గొప్ప అవకాశం కల్పించిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ స్వేచ్ఛాయుత వాతావరణంలో మనం నివసిస్తున్నామంటే అంబేద్కర్ చేసిన కృషిని వారు కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి మాత్రమే రాజ్యాంగం రచించలేదు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగంలో రచించిన ఆర్టికల్ ల ద్వారా ప్రతి ఒక్కరికి గొప్పగా ఉంటున్నాం. ప్రతి పౌరునికి రాజ్యాంగ హక్కులు ఉన్నాయని వారు అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీల నాయకులు, మున్సిపల్ అధికారులు మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణీ, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు..




**శంకరపట్నం:ఎప్రిల్14(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ శివారులో కూలీలతో వెళ్తున్న ప్యాసింజర్ ఆటో బోల్తా పడిన ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మహిళా కూలీలు వీణవంక మండలం కాపులపల్లి గ్రామానికి మొక్కజొన్న కంకిపొట్టు తీయడానికి వెళ్లారు. పనులు ముగించుకొని మధ్యాహ్నం తిరిగి ఆటోలో రాజాపూర్ గ్రామానికి వస్తుండగా ఆముదాలపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలవ్వగా నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను అంబులెన్స్ లో హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు తీవ్ర గాయాలైన మాతంగి మధురమ్మకు మెదడులో రక్తం గడ్డ కట్టినట్లు నిర్ధారించారు. ఆమెను మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన మరో వ్యక్తి ఆటో డ్రైవర్ కనకం అంజయ్యకు వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కనకం సంగీత కుక్కముడి వీరయ్య,కుక్క ముడి ఎల్లమ్మ లతో పాటు స్వల్ప గాయాలైన మరో ముగ్గురు మహిళలకు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా ప్రమాద స్థలం వద్ద క్షతగాత్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తదనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామంలో డా. బి.ఆర్ అంబేడ్కర్ నినాదాలతో మారుమోగించిన యువత. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు అన్ని కుల సంఘాల అన్ని పార్టీల నాయకులు,అంబేద్కర్ సంఘం నాయకులు,యువత పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామం లో డా.బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు



**హసన్ పర్తి ఏప్రిల్ 14(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం,పెంబర్తి గ్రామ అంబేద్కర్ భవన్ లో పెంబర్తి మాదిగ కుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కోయ్యాడ రఘు అధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగినవి ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాంనరసింహ రెడ్డి హాజరై మాట్లాడుతు అనగారిన వర్గాల ఆశజ్యోతి అణిచివేతకు గురియైన జాతుల నుండి ఉద్భవించిన మహనీయుడు అంబేద్కర్ సమ సమాజ నిర్మాణం కోసం బలహీన వర్గాల కోసం,పేద వర్గాల కోసం పోరాటం చేసిన సామాజిక,రాజకీయ,ఆర్థికవేత్త,విశ్వజ్ఞాని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కుల నిర్మూలన సమ సమాజ స్థాపన కోసం తన తనువునంత ధారపోసిన త్యాగ శీలి స్ఫూర్తి ప్రధాత.సామాజిక రాజకీయ సిద్ధాంతకర్త మానవ చరిత్రలో అత్యంత ప్రభావితమైన వ్యక్తుల్లో అంబేద్కర్ ఒక్కరూ.భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ప్రపంచ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.కాంతి కిరణాలు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో గొర్రె మహేందర్ జిల్లా ఛైర్మన్ ఎస్ సి సెల్ డిపార్ట్ మెంట్ కాంగ్రెస్ పార్టీ, పెంబర్తి మాజీ ఎంపి టి సి తాల్లపెల్లి కుమారస్వామి, మాజి సర్పంచ్ జోరుక పూల,పి ఏ సి ఎస్ కమిటి ఛైర్మన్ గోపాల్,మాజీ ఛైర్మన్ తోకల లక్ష్మా రెడ్డి, పెసరు శ్రీనివాస రెడ్డి,మధన్ గౌడ్, గొర్రె కిరణ్,ఇందిరమ్మ కమిటి సభ్యులు తాల్లపెళ్ళి రమ-రమేష్, కొయ్యాడా సునిల్,సౌరం సుధాకర్,పెంబర్తి మాదిగ కుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చాతల్ల సదానందం,మాజీ అధ్యక్షులు కోయ్యడ సాంబయ్య,దేవరాజు, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల బాబు, మాదిగ కుల పెద్దమనిషి సౌరంసమ్మయ్య,కె యు విద్యార్థులు సౌరం కిరణ్, కోయ్యడ విజయ్ కుమార్,మాజీ వార్డ్ సభ్యులు బలగాని రవీందర్, మాజీ యూత్ అధ్యక్షులు సౌరం చరణ్,సౌరం బాబు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ నేత భారతరత్న డాక్టర్ అంబేద్కర్..




**-లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరివాడు కాదు.. అంబేద్కర్ అందరివాడు , కానీ నేడు అంబేద్కర్ ని కొన్ని కులాలకే పరిమితం చేశారు. సభండ వర్గ హక్కుల కోసం పోరాటం చేసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం త్యాగానికి నిదర్శనం , బాల్యం నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొని తడిత , పిడిత నిమ్న , కుల ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ దేశంలో కోట్లాది ప్రజల బానిస సంఖ్యలు తెంపింది బాబా సాహెబ్ అంబేద్కర్. అణగారిన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాటం చేస్తూ తన కుటుంబాన్ని , నలుగురు పిల్లలను పౌష్టికాహారం లేక చనిపోవడం జరిగింది. ఈరోజు ఒక స్త్రీ పార్లమెంట్లో..అసెంబ్లీలో ఈ దేశానికి రాష్ట్రపతి అవుతుందంటే కారణం బాబా రాసిన రాజ్యాంగం తప్ప మరొకటి లేదన్నారు. ఈ దేశంలో బహుజన ప్రజలకు స్వేచ్ఛ వాయునందించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు



**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..**

**-ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం..**

**హనుమకొండ ఏప్రిల్ 14(మనవార్త ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన వారు కాదని బిఆర్ అంబేద్కర్ అందరివాడు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం సందర్భంగా హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ,స్టేషన్ ఘనపూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రూ పాషా, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత,ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తమకు ఎంపీ,ఎమ్మెల్యేలుగా ఈ అవకాశాలు లభించాయని అన్నారు.రాజ్యాంగం ద్వారా దేశంలోని పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనని పేర్కొన్నారు. రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలతో పాటు సామాజికంగా ఆర్థికంగా సమ సమాజం నిర్మించాలని ఆకాంక్షించారని అన్నారు. భారతదేశం అద్భుతంగా అభివృద్ధి సాధించాలని కాంక్షించి రాజ్యాంగం ద్వారా గొప్ప సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు.రాజ్యాంగం గొప్పతనాన్ని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లోని చివరి ఇంటి వరకూ కి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి గొప్ప సందేశానిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి మనల్ని గర్వపడేలా చేసిన ఘనత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..**

హనుమకొండ ఏప్రిల్ 14(మనవార్త ప్రతినిధి): ప్రపంచంలో మన దేశ రాజ్యాంగాన్ని అద్భుతంగా రచించి మనల్ని గర్వపడేలా చేసిన ఘనత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లనేనని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో హనుమకొండ జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ ఉత్సవానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ట్రైకార్ ఛైర్మెన్ బెల్లయ్య నాయక్, వివిధ సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిని వెలిగించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధం శరణం గచ్చామి గీతాన్ని ఆలపించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మన దేశ రాజ్యాంగాన్ని చూసి గర్వపడేలా చేసిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేనని అన్నారు. మనమందరం బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు.అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను ఆచరించినప్పుడే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. దేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన సేవలను భవిష్యత్తు తరాలకు అందిద్దామని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి ఎన్నో గొప్ప సేవలను అందించారని తెలిపారు. దేశ ప్రజలందరి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కాని ప్రస్తుతం కొందరు పదేపదే అబద్ధాలు చెబుతూ నిజం చేయాలని చూస్తున్నారని అన్నారు.అందుకే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక మాట చెప్పారని నిజం ఎప్పుడు ప్రజలకు తెలియాలన్నారు. ఓటు అనే గొప్ప ఆయుధాన్ని దేశ ప్రజలకు అందించారని అన్నారు.అందరూ సమానంగా జీవించే హక్కును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించారు.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత సయ్యద్ మగ్దుమ్ చేసిన వ్యాఖ్యానం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భాను ప్రసాద్, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ రాంచందర్ రావు, వైస్ ఛైర్మన్ సుకుమార్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, సింగారపు రవి ప్రసాద్, ఈ.వి. శ్రీనివాస్ రావు, వివిధ కుల సంఘాల నాయకులు మంద కుమార్, ఈశ్వర్ సింగ్, కూనమల్ల అనిత, బొర్ర సంపూర్ణ, బండి అశోక్, మంద వీరస్వామి, నమిండ్ల రవీందర్, యాకుబ్ రెడ్డి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**శంకరపట్నం:ఎప్రిల్14 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలో అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండలంలోని కేశవపట్నం,మొలంగూర్, తాడికల్,కన్నాపూర్, ఆముదాలపల్లి,రాజాపూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి అన్ని మతాల వారికి సమనహక్కులు సమాన విద్య లాంటి అనేక హక్కులను కలగ చేశారని కొనియాడారు.ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని దేశ యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ బత్తుల భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎస్సై కొత్తపల్లి రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్,బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, వివిధ రాజకీయ పార్టీల జిల్లా నాయకులు,మండల నాయకులు,సామాజిక కార్యకర్తలు,కుల సంఘాల నాయకులు,అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భారతరత్నరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ




**కల్వకుర్తి. ఏప్రిల్ 14. మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలోడా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆ మహనీయునికి విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖమంత్రిగా,ఆధునిక భారతసమాజనిర్మాణానికిపునాదులు వేసిన భారతరత్న అంబేద్కర్ జయంతిసందర్భంగాఆమహానుభావునిదేశసేవనుస్మరించుకుందామని,బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని,అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించుకుందామని తెలియజేశారు.అలాగే గ్రామస్తుల కోరిక మేరకుగ్రామంలోనిర్మాణంలో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయంతో పాటు ఎంతో పురాతనమైన ప్రాముఖ్యత కలిగిన శివాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాలపునర్నిర్మాణానికితనవంతుసహకారంఅందిస్తానని ప్రాముఖ్యత కలిగిన పురాతన దేవాలయాలచరిత్రముందుతరాలకుతెలిపేలపునర్నించుకుందామనిసందర్భంగాతెలియజేశారు.ఈకార్యక్రమంలోమాజీ సర్పంచ్ లు కిష్టారెడ్డి,వెంకటయ్య,మాజీ ఎంపీటీసీరామచంద్రయ్య,స్థానిక నాయకులు భరత్ రెడ్డి,సత్యనారాయణ,వెంకటరెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి, నాగేందర్,మహేష్,నరసింహ,శేఖర్, పర్శరాములు, చెన్నయ్య, బండిలక్ష్మయ్య,యుగంధర్,కుమార్,ప్రసాద్,పండు,సతీష్,శ్రీశైలం,సూర్యకుమార్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వానికేతన్ ఉపాధ్యాయుడికి అమలాపురంలో పురస్కారం..




**ఇల్లంతకుంట ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో వాణి నికేతన్ హై స్కూల్లో తునికి తిరుపతి తెలుగు ఉపాధ్యాయునిగా బోధిస్తూ కళా రంగంపై మక్కువతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనేక కవితలు పాటలు కథలు ఏకపాత్రాభినయాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివారం రోజు అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో,కోనసీమ రచయితల సంఘం,శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనానికి తునికి తిరుపతికి ఆహ్వానం రాగా కవి సమ్మేళనంలో పాల్గొని అత్యుత్తమ కవిత గానం చేసినందులుగాను కోనసీమ జిల్లా రచయితల సంఘం శ్రీ శ్రీ కళావేదిక వారు తునికి తిరుపతి గారికి.ఉగాది పురస్కారాన్ని అందజేశారు.ప్రాంతాల బేధం లేకుండా అత్యుత్తమ కవిత ప్రదర్శన చేసినందుకు గాను తిరుపతిని ఉగాది పురస్కారానికి ఎంపిక చేశామని శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తెలియజేశారు.ఉగాది పురస్కారం రావడం అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని.కవిత రచన పై ఉన్నటువంటి మక్కువ అంత దూరం తీసుకు వెళ్లిందని తిరుపతి తెలియజేశారు.ఈ పురస్కారంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్,కొల్లి రమావతి.ఈశ్వరి భూషణం జనార్ధన్.స్థానిక రాజకీయ నాయకుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.పురస్కారాన్ని అందుకున్నందుకు వానికేతన్ హై స్కూల్ యాజమాన్యం పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి మేడం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# పలు కార్యాలయాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**
అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని పలు కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు.
వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మెన్ స్వప్నా సదానందం,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్, తోపాటు పలు కార్యాలయాలలో ఆయా కార్యాలయ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, అధ్యాపకుడు, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ మూర్తి అని కొనియాడారు. మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం,వైస్ ఛైర్మన్,పాలక వర్గం సభ్యులు , మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా,మార్కెట్ సిబ్బంది,తహసిల్దార్ రమేష్, ఆర్ ఐ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దారుస్సలాం మసీదు నూతన కమిటీ నియామకం..



**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని మోమిన్ పూరా దారుస్సలాం మసీదు నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం.డి హాజీ పాషాకు కరీంనగర్ హీరా ఫౌండేషన్ అధ్యక్షులు ముఫ్తి గయాజుద్దీన్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం.డి సలీం, సెక్రటేరిగా ఎం.డి వాజిద్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హాజీ పాషా మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా పని చేస్తు మసీదు అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన ముఫ్తీ గయాజ్ సాహెబ్ (హీర ఫౌండేషన్),హుజూరాబాద్ నియోజకవర్గ మసీదు, ఈద్గ, ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షులు ముజహిద్ హుస్సేన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు, ఎంఏ ఫిరోజ్, ఉబెదుల్లా, సైఫీ, అలీబాబా, షాదాబ్, శానవాజ్, కలీం, కాలిద్, సమీర్, జమీర్, జియవుల్లా, ఇజాస్, తదితరు యువకులు మరియు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యంత వైభవంగా చంద్ర రథోత్సవం..



**జమ్మికుంట/ ఇల్లందకుంట: ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇళ్ళందకుంట శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు సీతారాముల చంద్ర రథోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ సీతారాములు చంద్ర రథం పై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామచంద్రున్ని దర్శించుకోవడానికి భక్తులు బారులుతీరారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం రోజున శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ఇంగిలి రామారావు పాలకవర్గ సభ్యులు, ఆలయ ఈవో కంది సుధాకర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఎండ కాలం దృష్టిలో పెట్టుకుని చల్వ పండిల్లు నీటి వసతి కల్పించారు. జమ్మికుంట రూరల్ సీఐ కే .కిషోర్ ఆధ్వర్యంలో పోలీసులు భద్రత ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది, ఇల్లందకుంట ఎస్సై ఎన్ రాజకుమార్, వీణవంక ఎస్సై తోట తిరుపతి సిబ్బంది పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## చిల్కానగర్ బ్రహ్మంగారి గుట్ట శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**-అధ్యక్షులుగా పోతుకునూరి సీతారాములు చారి...**
**-ప్రధాన కార్యదర్శిగా అలుగోజు ప్రసాద్ చారి...**
**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, ఏప్రిల్14, మనవార్త.**
చిల్కానగర్ బ్రహ్మంగారి గుట్టమీద శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పొతుకునూరి సీతారాములు చారి, ప్రధాన కార్యదర్శిగా అలుగోజు ప్రసాద్ చారి, కోశాధికారిగా కట్టోజు వెంకట రామనరసయ్య చారి, గౌరవ సలహాదారులుగా వడ్లూరి రాజయ్య చారి, కొత్తోజుబ్రహ్మాచారి, కొండోజు అశోక్ చారి, మారోజు లక్ష్మీనారాయణ చారి, సలహాదారులుగా పోలోజు నరసింహ చారి, యాసోజు నరసింహాచారి, కొత్తోజు పరిపూర్ణ చారి, ఇంద్రకంటి వెంకటాచారి, దేకటపల్లి నరసింహ చారి, ఉపాధ్యక్షులుగా చేపూరి బ్రహ్మచారి, తిప్పర్తి శంకరాచారి, చింతపట్ల బ్రహ్మాచారి, యేల్లంకి సత్యనారాయణ చారి, సహాయ కార్యదర్శులుగా చేపూరి వీరాచారి, పబ్బోజు పాండుచారి, కొత్తోజు చంద్రం చారి, శివకోటి శ్రీధర్ చారి, బైరోజు ఆంజనేయులు చారి, కార్యవర్గ సభ్యులుగా చొల్లోటి అశోక్ చారి, గొల్లపల్లి సత్యనారాయణ చారి,వెల్దుర్తి బాలాచారి, కొండపర్తి నరసింహ చారి, ఎర్రోజు రాములు చారి, బంగారోజు శ్రీనివాస్ చారి, ఏడోజు రాజు చారి, చింతపట్ల సాయిచారి, సంభోజు వెంకటేష్ చారి, వేమునూరు వెంకటచారి, మాచర్ల రవీందర్ చారిలను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఎదుగుదలకు తోడ్పడుతామని, సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరిస్తామని, సంఘ సభ్యులకు ఏ ఆపద వచ్చిన ముందుండి ఆదుకుంటామని, అలాగే మా మీద నమ్మకముతో ఈ బాధ్యతను పెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మన విశ్వకర్మ సంఘాన్ని మరింత బలోపితం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# చందుర్తి మండలం కిష్టంపేట లొ అంబెడ్కర్ జయంతి వేడుకలు..



**వేములవాడ , ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లొ ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు మాట్లాడుతూ, స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లొ మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, కొమ్ము రాజయ్య,నాయకులు గసికంటి రాములు, గసికంటి శంకర్, మొకానపెల్లి రాజారాం, మొకానపెల్లి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వేత్త ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సోమవారం రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక వేత్త , డాక్టరేట్ అవార్డు గ్రహీత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వతో ముఖాభివృద్ధికి ఆద్యుడు , భారత రాజ్యాంగ నిర్మాత , అంబేద్కర్ గొప్పతనాన్ని గ్రామ ప్రజలకు వివరిస్తూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని , భారత దేశంలోని ప్రతి పౌరుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ , గ్రామ పంచాయితీ సెక్రటరీ వెంకటేష్ , మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి వారి సారధ్యంలో అంబేద్కర్ 134జయంతి వేడుకలకు.ప్రముఖులు రాజకీయ నాయకులు హాజరు




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు ఆరుబయట ప్రదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కత్తి బాలకృష్ణ సుజాతనగర్ మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రో ప్రముఖులు హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల పీడిత అభ్యున్నతికై పాటుపడిన మహెూన్నత ఉద్యమ జ్వాల భారతదేశంలో సమానత్వం కోసం రాజకీయ ఆర్థిక పురోగతిని సాధించడానికి బాబాసాహెబ్ ఎనలేని కృషి భారతదేశానికి చేశారని భారతదేశ్యానికి సువిశాల సుసంపన్నమైన సర్వసత్యక సౌర భామ్యా రాజ్యాధికారాన్ని అందించారని భారతదేశాన్ని ప్రపంచ దేశ ప్రపంచ దేశాల సరసన చేర్చారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ ఆత్మ కమిటీ బత్తుల వీరయ్య మాట్లాడుతూ భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని మనదేశంలో ఆయన గొప్ప మేధస్సు కలిగిన వ్యక్తి అని ప్రపంచ జ్ఞాని అని ప్రపంచంలో ఎవరు చదవలేని అన్ని డిగ్రీలు ఆయన చదివారని వారి మేధో శక్తికి ప్రపంచమే తలవంచిందని ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అని వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ఎంతో గొప్పదని ఆయన ఆలోచనలు భారతదేశ వ్యవస్థ నడుస్తుందని భారత రాజ్యాంగన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గొర్రెలు మేకలు పెంపకదారులజిల్లానాయకులు బచ్చలకూర శ్రీను చెల్లి రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు భూపతి శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు మాలపంజర మాజీ సర్పంచ్ సీతారాములు చింతలపూడి జగన్ కేశవరావు ముఖ్యరాముర‌ళి కత్తి వెంకటేశ్వర్లు ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి కృష్ణ మాచిన శ్రీకాంత్ ముస్లిం మైనారిటీ జిల్లా నాయకులు షేక్ ఖాసిం గడ్డం రాజేందర్ జాన్ పాల్ అంబేద్కర్ కాన్షిరావ్ మహారాజ్ అరుణ్ తేజ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చీకట్లో వెలుగులు నింపిన నాయకుడు అంబేద్కర్ వాజేడు మండలం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్నం స్వామి




**-డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంఆర్పిఎస్ నాయకులు...**
**వాజేడు ఏప్రిల్ 14 మనవార్త**
భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వాజేడు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు. వాజేడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎంఆర్పిఎస్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చీకట్లో ఉన్న వారికి వెలుగు చూపిన మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని గొప్ప విశ్వవిద్యాలయాల్లో ఆయన చదువుకున్నారు. తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశ ప్రజల కోసం,అట్టడుగు వర్గాల కోసం ఉపయోగించారు. దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారు. మహిళలకు కార్మికులకు దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగు నింపిండు. అందరం సమాన హక్కులు పొందుతున్నామంటే దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణం. చదవండి, బోధించండి, సమీకరించండి, పోరాడండి అనే మంత్రాన్ని చెప్పిండు,దాన్ని ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. చదువు లేకుంటే జీవితం లేదు. వివక్ష పై పోరాటం చేయాలని అంబేద్కర్ చెప్పారు. అంబేద్కర్ జయంతి అంటే పూల మాలలు వేయడం కాదు,వారి ఆశయాలను కొనసాగించాలి. అంబేద్కర్ సిద్ధాంతాలు పాటించడమే నిజమైన నివాళి అని చెన్నం స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాజేడు మండల ఎస్సై రాజుకుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి గొప్ప మహానుభావుడి స్ఫూర్తిని ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేసి అందరూ అంబేద్కర్ ఆశయాలుకు అనుగుణంగా నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు పేట సమ్మలు,ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు లేగల రవి, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లె దేనార్జన్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,పూణెం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాకర్లపూడి విక్రాంతు బాబు, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ,సిపిఎం నాయకులు గుగ్గిల్ల దేవయ్య, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దావూద్,డిఎస్పి మండల అధ్యక్షుడు చెన్నం రాజు,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చెన్నం ఎల్లయ్య, అరికెళ్ల వేణు బాబు,లేగల నాగేష్,ప్రవీణ్ ప్రసాద్,వినోద్, ఇల్లందుల రాజు, శ్రీకాంత్, ప్రశాంత్,మాడుగుల జ్యోతి, ప్రసాద్,క్రాంతి కుమార్, లంజపేల్లి రాజు,అంకాల చంటి,చన్నం సాంబశివరావు,ఆదినారాణ రామ్మూర్తి,గుద్దేటి ఏసు తదితరులు పాల్గొన్నారు.